77)లలిత

ప॥ ఏగతి నుద్ధరించేవో యింతటిమీదట మమ్ము। భోగపుగోరికలచే బొలిసెబో పనులు॥

చ॥ పరగి నాలుకసొంపు వరసిపోయ। పరులనే నుతియించి పలుమారును।
విరసపుబాపములవినికిచే వీనులెల్లా। గొరమాలె మాకు నేటికులాచారములు॥

చ॥ మొక్కలాన బరధనమునకు జాచి చాచి। యెక్కువ జేతులమహి మెందో పోయ।

**********************************************************************************************



**********************************************************************************************

తక్కక పరస్త్రీల దలచి మనసు బుద్ధి। ముక్కపోయ మాకు నేటిముందరిపుణ్యములు॥

చ॥ యెప్పుడు నీచుల ఇండ్లకెడ తాకి పాదములు। తప్పనితపములెల్లా దలగిపోయ।
యిప్పుడే శ్రీవేంకటేశ యిటు నిను కొలువగా। నెప్పున నే జేసినట్టి నేరమెల్లా నడగె॥